మేడిగడ్డపై
ఎన్నో సందేహాలు




3లో.


RNI NO :Title-Code :-TELTEL02102

జర్నలిస్ట్ వార్త

తెలుగు దినపత్రిక

అనుక్షణం ప్రజలపక్షం...



WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త దిన పత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.

ఎడిటర్ : బిర్రు కరుణాకర్

Cell: 9701249103



సంపుటి - 1 సంచిక - 176 శనివారం 23 మార్చి 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# కేజ్రీవాల్‌కు ఆరు రోజుల కస్టడీ

**ఢిల్లీ మద్యం కేసులో కేజ్రీవాల్ 10 రోజుల కస్టడీని కోరుతూ ఈడీ పిటిషన్**

**ఢిల్లీ మద్యం కొత్త విధాన రూపకల్పన కేజ్రీవాల్ కనుసన్నుల్లోనే జరిగిందన్న ఈడీ న్యాయవాది**

**ఈ కేసులో అప్రూవర్లుగా మారిన వారిని నమ్మవలసిన అవసరం లేదన్న కేజ్రీవాల్ లాయర్**



**మార్చి22(జర్నలిస్ట్ వార్త) హైదరాబాద్:**
ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం..
కేజ్రీవాల్‌ను 6 రోజుల పాటు ఈడీ కస్టడీకి అనుమతించింది. మళ్లీ ఈ నెల 28న తిరిగి కోర్టులో అప్పగించాలని ఆదేశించింది.? కాగా, లిక్కర్ స్కాం కేసులో గత రాత్రి ఈడీ తనను అరెస్టు చేసిన కేసులో బెయిల్ కోరుతూ.. కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు నుంచి ఆయన ఉపసంహరించుకున్నారు. ట్రయల్ కోర్టును ఆశ్రయించేందుకు ఢిల్లీ సీఎం సిద్ధమైనట్లుగా తెలుస్తోంది. అయితే, ఇదే కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ నిరాకరించిన కొన్ని గంటల తరువాత ఈ పరిణామం చోటుచేసుకుంది. ఆమెకు బెయిల్ నిరాకరించిన సుప్రీంకోర్టు, ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని కవితను కోరింది

# మరో రెండు స్థానాలకు

## అభ్యర్థుల పేర్లను ప్రకటించిన బిఆర్ ఎస్..

**మెదక్ నుంచి మాజీ కలెక్టర్ వెంకటరామిరెడ్డి**

**నాగర్ కర్నూలలో ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్**

**ఒకరు మాజీ ఐఎఎస్, మరొకరు మాజీ ఐపిఎస్**



**మార్చి22(జర్నలిస్ట్ వార్త) హైదరాబాద్:** హైదరాబాద్ :మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా ఎమ్మెల్సీ, మాజీ కలెక్టర్ వెంకట్రామిరెడ్డి., నాగర్ కర్నూలు నుంచి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ బరిలోకి దిగనున్నారు.. ఈ మేరకు ఆ పార్టీ అధినేత కెసిఆర్ ప్రకటించారు..**మిగతాది 2లో...**

## ఇస్రో పునర్వినియోగ రాకెట్ 'పుష్పక్' ప్రయోగం విజయవంతం




**కర్ణాటకలోని చిత్రదుర్గలోగల ఏయిరోనాటికల్ టెస్టింగ్ రేంజ్‌లో ప్రయోగం**

**ప్రయోగ ప్రమాణాలకు అనుగుణంగా రన్‌వేపై ల్యాండింగ్**

**రాకెట్ వ్యర్థాల నిర్వహణ, సుస్థిర అంతరిక్ష యానం అభివృద్ధి లక్ష్యంగా ఇస్రో ప్రయోగాలు**

**మార్చి22(జర్నలిస్ట్ వార్త) హైదరాబాద్:**
దేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేస్తున్న పునర్వినియోగ వింగ్డ్ (విమానం తరహా రెక్కలు ఉన్న..) రాకెట్ పుష్పక్‌ను ఇస్రో నేడు విజయవంతంగా పరీక్షించింది. కర్ణాటకలోని చిత్రదుర్గలోగల ఏయిరోనాటికల్ టెస్టింగ్ రేంజ్‌లో ఈ ప్రయోగం నిర్వహించింది. ఇందులో భాగంగా పుష్పక్ తనంతట తానుగా రన్‌వేపై ల్యాండైంది. ఈ ప్రయోగాన్ని వీక్షించేందుకు ఇస్రో చైర్మన్ కూడా హాజరయ్యారు.**మిగతాది 2లో...**



# ప్రతిపక్షాలు లేకుండా చేయాలనే బీజేపీ ఏకైక లక్ష్యం

- కేజ్రీవాల్, కవిత అరెస్ట్‌లపై కేసీఆర్ తీవ్ర ఆగ్రహం
- కేజ్రీవాల్ అరెస్ట్ ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజు అని వ్యాఖ్య
- ప్రతిపక్షాలు లేకుండా చేయాలనే ఏకైక లక్ష్యంతో
- బీజేపీ పని చేస్తోందని విమర్శ
- మొన్న హేమంత్ సోరెన్, నిన్న కవిత, నేడు కేజ్రీవాల్ అరెస్ట్‌లు
- ఇందుకు నిదర్శనమన్న కేసీఆర్

**మార్చి22(జర్నలిస్ట్ వార్త) హైదరాబాద్:**
ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్‌పై బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ శుక్రవారం స్పందించారు. కేజ్రీవాల్ అరెస్ట్ ప్రజాస్వామ్య చరిత్రలో మరో చీకటి రోజు అన్నారు. ప్రతిపక్షాలు లేకుండా చేయాలనే ఏకైక లక్ష్యంతో బీజేపీ పని చేస్తోందని విమర్శించారు. ఇందుకు మొన్న హేమంత్ సోరెన్, నిన్న కవిత, నేడు కేజ్రీవాల్ అరెస్ట్‌లు ఇందుకు నిదర్శనం అన్నారు. ఈడీ, సీబీఐ, ఐటీ సహా దర్యాప్తు సంస్థలను కేంద్రం పావులుగా వాడుకుంటోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టుగా పరిణమిస్తున్న కేంద్రం చర్యలను బీఆర్ఎస్ తీవ్రంగా ఖండిస్తోందన్నాట్కరు. కేజ్రీవాల్ అరెస్ట్ రాజకీయ ప్రేరేపితమైన అరెస్ట్ అని... అక్రమ కేసులను వెంటనే వెనక్కి తీసుకొని, అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకెళ్ళండి

**సుప్రీంకోర్టులో కవితకు ఎదురు దెబ్బ**

**బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకే వెళ్లాలని సూచన**




**మార్చి22(జర్నలిస్ట్ వార్త) హైదరాబాద్:**
ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో నిందితురాలిగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సుప్రీంకోర్టులో నిరాశ ఎదురయింది. తనపై క్రిమినల్ ప్రొసీడింగ్స్ ను క్వాష్ చేయాలని, బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కవిత దాఖలు చేసిన పిటిషన్ ను విచారించిన సుప్రీంకోర్టు ధర్మాసనం... ఆమెకు బెయిల్ మంజూరు చేయడానికి నిరాకరించింది.పిటిషనర్ ఎవరైనా సరే తాము ఏకరీతి విధానాన్ని అనుసరిస్తామని ఈ సందర్భంగా ధర్మాసనం వ్యాఖ్యానించింది. బెయిల్ కోసం నేరుగా సుప్రీంకోర్టును ఆశ్రయించడాన్ని తాము అంగీకరించబోమని తెలిపింది. బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకే వెళ్లాలని సూచించింది. ఎవరైనా సరే బెయిల్ కోసం తొలుత కింది కోర్టుకే వెళ్లాలని స్పష్టం చేసింది. తన అరెస్ట్ చట్ట విరుద్ధమంటూ రాజ్యాంగ ఉల్లంఘనలకు సంబంధించి కవిత లేవనెత్తిన అంశాలను... గతంలో విజయ్ మదన్ లాల్ కేసుకు ధర్మాసనం జత చేసింది. కేవలం రాజ్యాంగ ఉల్లంఘనలకు సంబంధించిన అంశాలపై మాత్రమే విచారణ జరుపుతామని తెలిపింది.

# మూడంచెల వ్యూహం.. 14 సీట్లే లక్ష్యం

**లోక్‌సభ, అసెంబ్లీ, పోలింగ్ బూత్ స్థాయిలో సమన్వయ కమిటీలుప్రతి పోలింగ్ బూత్ కమిటీలో ఐదుగురు కీలక సభ్యులు**

**లోక్‌సభ ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్ కసరత్తు**

**ముఖ్యనేతలతో సమావేశమై చర్చించిన సీఎం రేవంత్‌రెడ్డి**



**మార్చి22(జర్నలిస్ట్ వార్త) హైదరాబాద్:**
పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రంలో కచ్చితంగా 14 సీట్లలో గెలవాలని లక్ష్యంగా పెట్టుకున్న కాంగ్రెస్.. ఆ దిశగా వ్యూహరచన చేస్తోంది. లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాలు, పోలింగ్ బూత్ స్థాయుల్లో మూడంచెలుగా పార్టీ సమన్వయ కమిటీలను నియమించాలని పీసీసీ తాజాగా నిర్ణయించింది. లోక్‌సభ నియోజకవర్గ స్థాయి కమిటీలో ఏఐసీసీ పరిశీలకులతోపాటు అక్కడి పార్టీ ముఖ్యులు సభ్యులుగా ఉంటారు. ఎమ్మెల్యే లేదా పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, ప్రతి మండలం నుంచి ముఖ్యనేతలు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సమన్వయ కమిటీలో సభ్యులుగా ఉంటారు. పోలింగ్ బూత్‌స్థాయి కమిటీలో దాని పరిధిలోని చురుకైన పార్టీ సభ్యులు ఐదుగురికి అవకాశం కల్పిస్తారు. ఈ ఐదుగురే ఈసారి పోలింగ్ వరకూ గ్రామాల్లో అత్యంత కీలక పాత్ర పోషించాలని పార్టీ నిర్దేశించింది. ఎన్నికలకు వీరే సైనికులుగా నిలబడాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకూ ఎలా ముందుకెళ్లాలనే అంశంపై అందుబాటులో ఉన్న పార్టీ ముఖ్యనేతలతో పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం తన నివాసంలో ప్రత్యేకంగా అంతర్గత సమావేశం నిర్వహించారు. ఎన్నికలయ్యేంత వరకు రాష్ట్ర ముఖ్య నేతలందరూ కలిసికట్టుగా బాధ్యతలను పంచుకోవాలని, కార్యకర్తల వెన్నంటి ఉండాలని సీఎం సూచించారు. 2019లో తనకు విజయం తెచ్చిపెట్టిన మల్కాజిగిరి లోక్‌సభ ఎన్నికల్లో అనుసరించిన మోడల్‌ను రాష్ట్రమంతటా అమలుచేయాలని ఇప్పటికే పార్టీ ముఖ్యులకు ఆయన దిశానిర్దేశం చేశారు. అందులో భాగంగా ఒకట్రెండు రోజుల్లోనే అన్ని నియోజకవర్గాల్లో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పార్టీ అభ్యర్థికి పోలయ్యే ఓట్ల సంఖ్య.. పోలింగ్ బూత్ కమిటీ సభ్యుల పనితీరుకు ప్రాతిపదికగా ఉంటుందన్నారు. పార్టీ విజయం కోసం కష్టపడి పనిచేసిన బూత్ కమిటీ సభ్యులకు భవిష్యత్తులో తగిన గుర్తింపునిస్తామని రేవంత్‌రెడ్డి తెలిపారు. పనితీరునుబట్టి త్వరలో నియమించే ఇందిరమ్మ కమిటీల్లో వారికే ప్రాధాన్యమివ్వాలని నిర్ణయించారు.

# మరో రెండు స్థానాలకు అభ్యర్థుల పేర్లను ప్రకటించిన బిఆర్ ఎస్..

(మొదటి పేజి తరువాయి)
గతంలో మెదక్ కు ప్రకటించిన వంటేరు ప్రతాప్ రెడ్డి పోటీకి సముఖత వ్యక్తం చేయకపోవడంతో ఆయన స్థానంలో వెంటకరామిరెడ్డిని ప్రకటించారు.. ఇక బిఎస్పీ కి రాజీనామా చేసిన ప్రవీణ్ కుమార్ నాగర్ కర్నూల్ లోక్ సభ స్థానం నుంచి పోటీ చేయనున్నారు..వెంకట్రాంరెడ్డికి ఉమ్మడి మెదక్ జిల్లాతో అవినాబావ సంబంధం ఉన్నది. ఉమ్మడి జిల్లాలో అధికారిగా వివిద హెూదాల్లో సుదీర్ఘకాలం పనిచేశారు. డ్వామా పీడీ మొదలుకుని అడిషనల్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్ గా, 2014 నుంచి 2017 వరకు ఉమ్మడి జిల్లా జేసీగా పనిచేశారు. ఆ తరువాత కొత్త జిల్లాల ఏర్పాటు తరువాత సిద్దిపేట జిల్లా కలెక్టర్ గా సుదీర్ఘకాలం ఐదేండ్లు పనిచేశారు. ఆ తరువాత మెదక్ జిల్లా ఇన్ చార్జి కలెక్టర్ గా కూడా ఇక సంవత్సరం పాటు విధులు నిర్వహించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్ జిల్లాలో ఎక్కడి వెళ్లినా వెంకట్రాంరెడ్డి సుపరిచుతడని చెప్పుకోవచ్చు. మాజీ సీఎం కేసీఆర్ కు సన్నిహితుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. ఈ కారణంగానే సర్వీసు ఉండగానే ఆయన తన పదవికి రాజీనామా చేయడంతో ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు కెసిఆర్ . కాగా సిద్దిపేట జిల్లాలో నిర్మించిన రంగనాయక్ సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ ల నిర్మాణంలో వెంకట్రాంరెడ్డి ప్రధాన పాత్ర పోషించారు.ప్రాజెక్టుల నిర్మాణానికి భూసేకరణ చేయడంలో సక్సెస్ అయ్యారు.

# దయచేసి నన్ను నమ్మండి

**: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

**ఉన్నతమైన లక్ష్య సాధన కోసం కొన్ని త్యాగాలు తప్పవన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

**కొన్ని శక్తులు తనపై సోషల్ మీడియా వేదికగా దాడి చేశాయని ఆవేదన**

**దయచేసి నన్ను నమ్మండి... మీరూ నాతో కలిసి రండి అని పిలుపు**




**మార్చి22(జర్నలిస్ట్ వార్త) హైదరాబాద్:**
నా రాజకీయ ప్రస్థానంలో ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలు మిమ్మల్ని బాధపెట్టి ఉండవచ్చు.. కానీ దయచేసి నన్ను నమ్మండి... మీ నమ్మకాన్ని వమ్ముచేయనని ఇటీవల బీఆర్ఎస్‌లో చేరిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బీఆర్ఎస్ ఆయనను నాగర్ కర్నూల్ లోక్ సభ అభ్యర్థిగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఆయన శుక్రవారం ఎక్స్ వేదికగా ఓ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా శ్రేయోభిలాషులను ఉద్దేశించి ఆయన ట్వీట్ చేశారు.
నా రాజకీయ ప్రస్థానంలో ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలు మిమ్మల్ని బాధ పెట్టి ఉండవచ్చు... నాకూ బాధగానే ఉంది... ఒక ఉన్నతమైన లక్ష్య సాధన కోసం కొన్ని త్యాగాలు తప్పవు.. అని ఆయన పేర్కొన్నారు. అయితే విషయాన్ని అర్థం చేసుకోకుండా, తన మీద సోషల్ మీడియా వేదికగా కొన్ని శక్తులు (కొంతమంది ఆప్తులు సహా) తీవ్రమైన దాడి చేశాయని, ఇంకా చేస్తూనే ఉన్నాయన్నారు. ఇలాంటి అనాగరికమైన దాడులు తనకు కొత్త కాదని... తనను, పేద ప్రజల జీవితాలను సమూలంగా మార్చాలన్న తన లక్ష్యం నుండి ఈ చిల్లర దాడులు దూరం చేయలేవని పేర్కొన్నారు.
'నేను ఇన్నాళ్లు నిస్వార్థంగా పీడిత ప్రజల కోసమే పని చేశాను. చట్ట సభల్లో కూడా మీ గొంతుకగా ఉండాలనే లక్ష్యంతో ఎంతో విలువైన ఉద్యోగాన్ని సైతం వదలి రాజకీయాల్లోకి వచ్చాను. అసెంబ్లీలో బహుజనుల గొంతుకగా ఉండాలని రాత్రింబవళ్లు శ్రమించినా మొదటి ప్రయత్నంలో విఫలమయ్యాను. తెలంగాణ వాదం-బహుజన వాదం రెండూ ఒకటేనని నమ్మి ఎంతో శ్రమించి కేసీఆర్, బెహన్జీ మాయావతి గార్లను ఒప్పించి తెలంగాణలో చారిత్రాత్మక పొత్తు ఏర్పాటయ్యేలా చూశాను. కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల అది చివరి నిమిషంలో రద్దయినప్పటికీ, ఇచ్చిన మాట మేరకు విశాల తెలంగాణ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, దేశంలో కోట్లాది బహుజనుల బంగారు భవిష్యత్తు కోసం, భారత రాజ్యాంగ విలువల రక్షణ కోసం, కేసీఆర్‌తోనే కలసి ప్రయాణించాలనుకున్నాను. బీజేపీ కుట్రల నుండి దేశాన్ని రక్షించే దమ్ము, ధైర్యం కాంగ్రెస్‌కు ముమ్మాటికీ లేదు. అందుకే నేను ఇటీవలే భారాసలో చేరాన'ని పేర్కొన్నారు.ఈ యుద్ధంలో కేసీఆర్ మార్గదర్శనంలో సర్వశక్తులొడ్డి విజయం కోసం పోరాడతానని... దయచేసి మీరూ తనతో రావాలని పిలుపునిచ్చారు. మీకు చేతనైన సాయం చేయండి... మీ విలువైన సమయమివ్వండి... నాగర్ కర్నూల్ నియోజకవర్గానికి వచ్చి కారు గుర్తుకు ఓటెయ్యమని ఇంటింటికి ప్రచారం చేయండి... లేదా మీకు తెలిసిన వారికందరికీ కనీసం ఫోన్ చేసి అయినా చెప్పండని విజ్ఞప్తి చేశారు. నేను చట్టసభల్లో కూర్చుంటే మీరందరూ అక్కడ కూర్చున్నట్లేనని... నేను నేను కాదు... మీరే... మనమందరమూ కూడా అని పేర్కొన్నారు. అలాగే తనకు నాగర్ కర్నూలు లోక్ సభ సీటును కేటాయించిన కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# రేవంత్ రెడ్డి మోదీకి అనుకూలం

**రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ నాయకత్వంలో పనిచేయడం లేదు... మోదీకి అనుకూలంగా ఉన్నారు: హరీశ్ రావు**

**మద్యం కేసులో ఖర్గే, రాహుల్ గాంధీ స్పందిస్తున్న తీరుకు భిన్నంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ఆగ్రహం**

**సీఎం తీరు బీజేపీకి బీ టీమ్ లీడర్‌లా కనిపిస్తోంది తప్ప కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా వ్యవహరించడం లేదని వ్యాఖ్య**

**బీఆర్ఎస్‌ను ఇబ్బంది పెట్టేందుకే బీజేపీ తరపున వకాల్తా పుచ్చుకొని అసత్యాలు చెబుతున్నారని ఆగ్రహం**



**మార్చి22(జర్నలిస్ట్ వార్త) హైదరాబాద్:**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నాయకత్వంలో పని చేయడంలేదని... ఆ పార్టీ విధానాలకు వ్యతిరేకంగా, బీజేపీకి, ప్రధాని మోదీకి అనుకూలంగా పని చేస్తున్నారని మరోసారి తేలిపోయిందని బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... మద్యం కేసులో ఈడీ, సీబీఐ విషయంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందిస్తున్న తీరుకు భిన్నంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి తీరు బీజేపీకి బీ టీమ్ లీడర్‌లా కనిపిస్తోంది తప్ప కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా వ్యవహరిస్తున్నట్లుగా కనిపించడం లేదన్నారు.మద్యం పాలసీ కేసు విషయంలో ఇన్నాళ్లు తాము చెబుతున్నదే ఇప్పుడు ఖర్గే, రాహుల్ గాంధీ చెప్పారన్నారు. దర్యాప్తు సంస్థలను ప్రధాని మోదీ తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని ఆరోపించారు. మద్యం కేసు పేరుతో రాజకీయ వేధింపులు సరికాదన్నారు. ఈ విషయంలో తమ వాదనను ఏఐసీసీ కూడా బలపరిచిందన్నారు. మద్యం కేసు అనేది ఒక కుట్ర అని... తప్పుడు కేసులు బనాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టులను కాంగ్రెస్ అగ్రనేతలు కూడా చెబుతున్నారని పేర్కొన్నారు. కానీ రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాత్రం ఏఐసీసీ నాయకులకు భిన్నంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.మద్యం కేసులో నిందితుల అరెస్ట్ ఇప్పటికే ఆలస్యమైందని కాంగ్రెస్ నేతలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మనిషి కాదని, ఆరెస్సెస్ భావజాలం నిండి ఉన్న మోదీ మనిషి అన్నారు. తాము ముందు నుంచీ అదే చెబుతున్నామని... అది అదే ఇప్పుడు నిజమని తేలిందన్నారు. తాను కాంగ్రెస్ పార్టీలో ఉన్న విషయం మరిచినట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేవలం బీఆర్ఎస్‌ను రాజకీయంగా ఇబ్బంది పెట్టేందుకు బీజేపీ తరఫున వకాల్తా పుచ్చుకొని అసత్యాలు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు.

# దొంగలను దంచికొట్టిన తల్లీకూతుళ్లు

**మార్చి22(జర్నలిస్ట్ వార్త) హైదరాబాద్:**
ఇద్దరు అగంతకులు ఓ ఇంట్లో చొరబడి తల్లీకూతుర్లను తుపాకీ, కత్తితో బెదిరించి చోరీకి యత్నించిన ఘటన బేగంపేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని జైన్‌నగర్‌లో కలకలం సృష్టించింది. స్థానికులు, బేగంపేట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బేగంపేట్ జైన్ నగర్‌లో ఉంటున్న అమితామెహోత్ ఇంట్లోకి గురువారం రాత్రి ఒకరు హెల్మెట్, మరొకరు టోపీ, మాస్క్ ధరించి కత్తి, తుపాకీతో ఇంట్లోకి చొరబడ్డారు. ఇంట్లో ఉన్న తల్లీకూతుర్లను బెదిరించి దాడి చేసి చోరీకి యత్నించారు.ఆ తల్లీకూతుర్లు దుండగులను ఎదిరించి తుపాకీ, కత్తి లాక్కున్నారు. వారితో బీభత్సంగా పోరాడారు. తల్లీకూతుర్ల దాడిని తట్టుకోలేక ఆ ఇద్దరు అగంతకులు అక్కడి నుంచి పారిపోయారు. అయితే..




పోలీసులు సీసీటీవీ కెమెరాలను పరిశీలించి నిందితుల ఇద్దరినీ అరెస్టు చేశారు. నిందితులు తెలిసిన వారా? లేక బయట నుంచి వచ్చిన దొంగలా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.మారణాయుధాలతో ఇంట్లోకి చొరబడిన దుండగులను ధైర్యంగా ఎదుర్కొన్న తల్లికుమార్తెల పోరాట పటిమ అభినందనీయమని అన్నారు నార్త్ జోన్ డీసీపీ రోహిణి ప్రియదర్శిని. వారి నివాసానికి వెళ్లిన డిసిపి తల్లి కుమార్తెలు సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దొంగలను పట్టుకునేందుకు అమిత్ మహెూత్, ఆమె మైనర్ కూతురు చేసిన కృషి ఇతరులకు స్ఫూర్తినిచ్చేదిగా ఉందని అన్నారు. పదకొండేళ్ల సర్వీసులో ఇంత ధైర్యం చూపిన మహిళలను చూడలేదన్నారు డిసిపి . ఇక్కడ ఒక నిందితుడు పట్టుబడగా, . మరో నిందితుడిని కాజీపేటలో జీఆర్పీ పోలీసులు పట్టుకున్నారని వెల్లడించారు. . ఆయుధాన్ని ఎక్కడి నుంచి తీసుకొచ్చారు.. గతంలో ఏమైనా కేసులు ఉంటే దర్యాప్తు చేస్తున్నామన్నారు. మహిళలు కూడా ఆత్మరక్షణ నేర్చుకోవాలని డీసీపీ రోహిణి ప్రియదర్శిని పిలుపు ఇచ్చారు..

# 'పుష్పక్' ప్రయోగం విజయవంతం

(మొదటి పేజి తరువాయి)
అంతరిక్ష రంగంలో సుస్థిరత, వ్యర్థాల తగ్గింపు దిశగా ఇస్రో గత దశాబ్దకాలంగా పుష్పక్‌ను అభివృద్ధి చేస్తోంది. ఇది సింగిల్ స్టేజ్ టూ ఆర్బిట్ రాకెట్. అంటే..పీఎస్ఎల్వీ లాగా వివిధ దశలకు బదులు ఒకే దశలో కక్ష్యలోకి చేరుకుంటుంది. ఇందులో అత్యాధునిక ఎక్స్-33 అడ్వాన్స్డ్ టెక్నాలజీ డెమాన్‌స్ట్రేటర్, ఎక్స్-34 టెస్ట్‌బెడ్ టెక్నాలజీ డెమాన్‌స్ట్రేటర్, ఆధునికీకరించిన డీసీ-ఎక్స్ఏ ఫ్లైట్ డెమాన్‌స్ట్రేటర్ ఉన్నాయి. పుష్పక్‌ను విజయవంతంగా ప్రయోగించడం ఇస్రోకు ఇది మూడోసారి. గతేడాది జరిపిన పరీక్షలో ఎయిర్‌ఫోర్సు హెలికాప్టర్ నుంచి వదిలిన పుష్పక్..మానవుల నియంత్రణ లేకుండా తనంతట తానుగా ల్యాండయింది. దీంతో, ఆర్బిటల్ రీఎంట్రీ సామర్థ్యం సముపార్జనలో ఒకడుగు ముందుకు వేసింది. ఇస్రో నిర్మించబోయే అంతరిక్ష స్పేస్ స్టేషన్‌కు విడిభాగాలు, వ్యోమగాముల తరలింపులో ఈ రాకెట్ కీలకం కానుంది. రూ. 100 కోట్లతో ఇస్రో 'పుష్పక్ విమాన్' ప్రాజెక్టు చేపట్టింది. 2012లో ఈ రాకెట్ డిజైన్‌కు ఆమోదం లభించడంతో ఇస్రో ఆర్ఎల్వీ-టీడీ పేరిట ఓ ప్రయోగాత్మక పునర్వినియోగ రాకెట్ మోడల్‌ను రూపొందించింది. ఈ రాకెట్ సామర్థ్యాలను 2016లో తొలిసారిగా పరీక్షించారు. పునర్వినియోగ సామర్థ్యం ఉన్న రాకెట్‌తో అంతరిక్ష ప్రయోగాల్లో వ్యర్థాల విడుదల తగ్గుతుందని ఇస్రో చెబుతోంది.

# ఈ అరెస్ట్ ప్రజాస్వామ్యంపై దాడి

**ప్రతిపక్షంలోని వారిని లక్ష్యంగా చేసుకుంటున్నారన్న మమతా బెనర్జీ**



**మార్చి22(జర్నలిస్ట్ వార్త) హైదరాబాద్:**
ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్ట్ చేయడంపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ స్పందించారు. ఆమె బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ అరెస్ట్ ప్రజాస్వామ్యంపై దాడి అని మండిపడ్డారు. ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా ఈ అరెస్టును ఖండించారు.ప్రతిపక్షంలో ఉన్న ముఖ్యమంత్రులను ఉద్దేశ్యపూర్వకంగా లక్ష్యంగా చేసుకొని అరెస్ట్ చేస్తున్నారని, ఇది చాలా దారుణమని విమర్శించారు. అదే సమయంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ సీబీఐ లేదా ఈడీ దర్యాప్తు చేస్తున్న నాయకులు ఎవరైనా బీజేపీలో ఉంటే మాత్రం వారికి శిక్షపడదని ఆరోపించారు. ముఖ్యంగా ఇతర పార్టీలో ఉన్నప్పుడు దర్యాప్తు సంస్థలు వెంటబడతాయని... బీజేపీలో చేరిన తర్వాత ఎలాంటి శిక్ష ఉండదన్నారు. ఇలాంటి వైఖరిని ప్రజాస్వామ్యంపై తీవ్రమైన దాడిగా మమతా బెనర్జీ పేర్కొన్నారు.

# ఎన్నికల ప్రభావం.. టీఎస్ ఐసెట్, ఈఏపీసెట్, ఈసెట్ పరీక్షతేదీల్లో మార్పులు..

**మార్చి22(జర్నలిస్ట్ వార్త) హైదరాబాద్:**
పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో టీఎస్ ఐసెట్, ఈపీఏసెట్, ఈసెట్ తేదీలను మారుస్తున్నట్లు తెలంగాణ ఉన్నత విద్యామండలి శుక్రవారం ప్రకటించింది. మే 9 నుంచి 12 వరకు జరగాల్సిన ఈఏపీసెట్‌ను మే 7 నుంచి 11కి రీషెడ్యూల్ చేశారు. జూన్ 4, 5 తేదీల్లో జరగాల్సిన ఐసెట్‌ను జూన్ 5, 6 తేదీలకు మార్చినట్లు విద్యా మండలి తెలిపింది. అదేవిదంగా మే 7,8 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ ప్రవేశ పరీక్షలు.. మే 9,10,11 తేదీల్లో ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నట్లు విద్య మండలి పేర్కొంది.

# నలుగురు ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు..



**మార్చి22(జర్నలిస్ట్ వార్త) హైదరాబాద్:**
తెలంగాణ రాష్ట్రంలోని నలుగురు ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఎన్నికల పిటిషన్లపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఎన్నికల అఫిడవిట్‌లో అవకతవకలు, ఓటర్లకు డబ్బులు పంచారన్న ఆరోపణలపై నోటీసులు ఇచ్చింది. నోటీసులు అందుకున్న వారిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోవా లక్ష్మీ, మాగంటి గోపీనాథ్, ఇటీవల బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన దానం నాగేందర్‌తో పాటు సీపీఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావులు ఉన్నారు.

# ఎపిలో తెలంగాణ బిజెపి నేతకు చంద్రబాబు టిక్కెట్ ఆఫర్





**మార్చి22(జర్నలిస్ట్ వార్త) :**
అమరావతి: ఎన్నికల తరుణం సమీపిస్తున్న వేళ తెలుగు రాష్ట్రాల్లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. శుక్రవారం టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పార్టీ అభ్యర్థుల మూడో జాబితాను విడుదల చేశారు. 13 మంది పార్లమెంట్ (ఎంపీ) అభ్యర్థులను, 11 మంది శాసనసభ సభ్య (ఎమ్మెల్యే) అభ్యర్థులను ప్రకటించారు. తెలంగాణ బిజెపి అధికార ప్రతినిధికి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్‌లో ఎంపీ టిక్కెట్టు ఆఫర్ చేయడం గమనార్హం. బాపట్ల ఎంపి అభ్యర్థిగా మాజీ డిజిపి కృష్ణప్రసాద్‌ను ప్రకటించారు.ఇటీవల తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి బిజెపి టికెట్ ఆశించిన కృష్ణప్రసాద్ కు దక్కలేదు. వచ్చే లోక్‌సభ ఎన్నికలకు వరంగల్ నుంచి బిజెపి ఎంపి టికెట్‌ను ఆశించిన ఆయన చివరకు ఎపిలోని బాపట్ల లోక్‌సభ స్థానానికి టిడిపి అభ్యర్థిగా ప్రకటించారు.

# మేడిగడ్డపై ఎన్నో సందేహాలు

**మార్చి22(జర్నలిస్ట్ వార్త) హైదరాబాద్:** ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేయాలన్న లక్షంతో లక్షన్నర కోట్ల రూపాలయ ప్రజాధనం వెచ్చించి నిర్మించిన కాళేశ్వరం ఎత్తిపోతల సాగునీటి పథకంలో వైఫల్యాలకు గల కారణాలు ..వాటి వెనుక దాగిన సాంకేతిక లోపాలు.. ఈ పథకంలో భాగంగా గోదావరి నదిపై నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిన ఘటనలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటి నియిమించిన నిపుణుల కమిటీ తేల్చిన వాస్తవాలు ఏమిటీ అన్నది రాష్ట్ర ఇంజనీరింగ్ వర్గాల్లో ఆసక్తిని రేపుతోంది. ప్రభుత్వంతోపాటు ఉత్తర తెలంగాణ రైతాంగం కూడా కమిటీ విచారణ మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేలను తిరిగి పునరుద్దరించి వాటిని వినియోగంలోకి తెచ్చేందుకు కమిటి ఇవ్వనున్న నివేదికపై ఆసక్తిగా ఎదురు చూస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్ధన మేరకు కేంద్ర ప్రభుత్వం నియమించిన డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిపుణుల కమిటీ ఈనెల 6న తొలివిడతగా రాష్ట్రంలో పర్యటించింది.నాలుగు రోజుల పాటు ఇక్కడే మకాం వేసి మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసింది. బ్యారేజీలకు జరిగిన నష్టాలను అంచనా వేసింది. నీటిపారుదల శాఖ ఉన్నతాధికారలుతోపాటు నిర్మాణ సంస్థల ప్రతినిధులతో కూడా సమావేశాలు నిర్వహించింది. ప్రాథమిక సమాచారాన్ని సేకరించింది. మలిదఫాగా నిపుణుల కమిటీ ఈ నెల 20న రాష్ట్రానికి వచ్చింది. జలసౌధలోని నీటిపారుదల ప్రధాన కార్యాలయం కేంద్రంగా మూడు రోజులు పాటు అధికారులతో సమావేశాలు నిర్వహించింది. వివిధ కీలక విభాగాల అధిపతులు, ముఖ్య అధికారులతో విడివిడిగా భేటిలు జరిపింది. సాంకేతిక పరమైన అంశాలతో కూడిన ప్రశ్నల వర్షం కురిపించింది. సందేహాల నివృత్తి కోసం గుచ్చిగుచ్చి ప్రశ్నించింది. వారి నుంచి కీలక సమాచారం రాబట్టే ప్రయత్నం చేసింది. నిపుణుల కమిటీకి నేత్రుత్వం వహిస్తున్న సిడబ్ల్యుసి మాజీ చైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్‌తోపాటు ఈ కమిటీలోని వివిధ విభాగాలకు చెందిన నిపుణులు వి.సి విద్యార్థి, ఆర్ పాటిల్, శివకుమార్ శర్మ, రాహుల్ కుమార్ సింగ్, అమితాబ్ మీనా బ్యారేజీల నిర్మాణంలో వైఫల్యాలను వెలికి తీసేందుకు శతవిధాల ప్రయత్నాలు చేశారు. ఇంతా చేసినా నీటిపారుదల శాఖకు చెందిన



అధికారుల నుంచి. బ్యారేజిలు నిర్మించిన కాంట్రాక్టు కంపెనీల నుంచి అసలు నిజాలు మాత్రం బయటపడలేదు.కాళేశ్వరం ఎతిపోతల పథకంలో డిపిఆర్ రూపకల్పను నుంచి డిజైన్ల రూపకల్పన, బ్యారేజీల నిర్మాణం కోసం స్థలాల ఎంపిక, భూ భౌగోళిక అధ్యయనాలు, పునాదుల లోతుల్లో నేల స్వభావం వాటి పరిక్షలు, సాంకేతిక పరమైన ఉన్నతా స్థాయి సంస్థల అభిప్రాయాలు, బ్యారేజిల నిర్మాణం, వాటి పనుల పర్యవేక్షణ, నాణ్యత పరిక్షలు వాటి నిర్ధారణ తదితర అంశాల్లో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖలో అత్యున్నత స్థానంగా బావించే ఇంజనీర్ ఇన్ చీఫ్‌గా తొలి నుంచి ఉంటూ వచ్చిన మురళీధర్ రావుతోపాటు మరో ఈఎన్‌సి వెంకటేశ్వరరావుల నుంచి ముఖ్య సమాచారం తెలుసుకునే ప్రయత్నాల్లో కూడా అశించిన రీతిలో కమిటీ అడుగులు ముందుకు పడలేదు. సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్, ప్రాజెక్టు ఆపరేషన్ మెయింటినెన్స్ అధికారుల నుంచి కూడా అవసరమైన సమాచారం వెలికి తీసే ప్రయత్నం చేశారు. నీటి పారుదల రంగానికి చెందిన వివిధ శాఖల ముఖ్య అధికారుల నుంచి రాబట్టుకున్న సమాచారాన్ని విడివిడిగా జరిపిన భేటీల్లో క్రాస్ చెక్ చేసుకున్నారు. వీటిలో కొన్నింటికి మాత్రమే ఖచ్చితమైన నిర్ధారణ జరిగినట్టు తెలుస్తోంది. శుక్రవారం కూడా ఉదయం రాష్ట్ర డ్యాం సేఫ్టీ ఆర్గనైజేషన్ ఇంజనీర్లు, రాష్ట్ర విజిలెన్స్ విభాగం డైరెక్టర్ జనరల్ రాజీవ్ రతన్‌తోపాటు మరికొందరు అధికారులతోనూ కమిటీ సమావేశమైంది. ఈ సమావేశం అనంతరం నిపుణుల కమిటీ రాజేంద్రనగర్‌లోని తెలంగాణ రాష్ట్ర ఇంజనీరింగ్ రీసెర్చ్ లేబరేటరీలో ఉన్న మేడిగడ్డ సహా ఇతర ఆనకట్టల నమూనాలను చంద్రశేఖర్ అయ్యర్ కమిటీ పరిశీలించింది. కమిటీ దాదాపు మూడు గంటల పాటు బ్యారేజి నమూనాలను పరిశీలించింది. అందులోని సాంకేతిక అంశాలను క్షుణ్ణంగా తెలుసుకుంది. భూసార పరీక్షలు నిర్వహించిన ఇంజినీర్లతోనూ కమిటీ చర్చించి అన్ని అంశాలను ఆరా తీసింది. అనంతరం రాష్ట్ర పర్యటన ముగించుకొని కమిటీ దిల్లీ బయల్దేరి వెళ్లింది.

**మరింత లోతుగా అధ్యయనం: అయ్యర్**

మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు ఘటనలో నీటిపారుదల శాఖకు చెందిన వివిధ విభాగాల ముఖ్య అధికారులతో సమావేశాలు, సమీక్షలు, వివరాల సేకరణల అనంతరం తమ మూడు రోజుల పర్యటనను ముగించుకున్న నిపుణుల కమిటీ ఢిల్లీకి బయలు దేరేముందు మీడియాతో మక్తసరిగా కొన్ని విషయాలు వెల్లడించింది .నిపుణుల కమిటీ అధ్యక్షుడిగా ఉన్న చంద్రశేఖర్ అయ్యర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మేడిగడ్డ, అన్నారం , సుందిళ్ల బ్యారేజీలపై వివిధ అంశాలకు సంబంధించి ఎన్నో సందేహాలు నివృత్తి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటి వరకూ జరిగిన విచారణలో కొన్ని విషయాలు మాత్రమే వెలుగులోకి వచ్చినట్టు తెలిపారు. కీలకమైన వాటిని ,సాంకేతిక పరమైన ముఖ్య అంశాలు ఆధారాలతో బయటకు వెలికి తీయాలంటే మరింత లోతుగా అధ్యయనం అవసరం ఉందన్నారు.

# ప్రాంతీయ పార్టీలను బలహీనపరచడానికే ఈడీ అరెస్టులు

## భారాస ఎంపీల ధ్వజం



**మార్చి22(జర్నలిస్ట్ వార్త) హైదరాబాద్:** : ప్రాంతీయ పార్టీలను బలహీనపరచడానికి.. ఆ పార్టీల నాయకులే లక్ష్యంగా ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఈడీ దాడులు చేయిస్తూ అరెస్టులకు పాల్పడుతోందని భారాస ఎంపీలు ధ్వజమెత్తారు.లోక్‌సభ ఎన్నికల్లో లబ్ధి పొందడానికే.. షెడ్యూల్ విడుదల కావడానికి ఒకరోజు ముందు తమ పార్టీ ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేశారని విమర్శించారు. కవిత బాధితురాలే తప్ప నిందితురాలు కాదని.. కడిగిన ముత్యంలా బయటికొస్తారని ధీమా వ్యక్తం చేశారు.శుక్రవారం దిల్లీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో.. లోక్‌సభలో భారాస నేత నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు కేఆర్ సురేశ్‌రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, మహబూబ్‌నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డిలు మాట్లాడారు. "తెలంగాణలో, దిల్లీలో జరిగిన సంఘటనలను దేశ ప్రజలంతా గమనిస్తున్నారు. చరిత్రలో ఎప్పుడూలేని విధంగా కేంద్రం రాజకీయ కక్ష సాధింపులకు పూనుకొంది. అందులో భాగంగానే కవిత అరెస్టు జరిగింది. ప్రాంతీయ పార్టీలు, నాయకులను బలహీనపరచి.. లొంగిపోయేలా చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. తొలినుంచీ మిత్రులుగా ఉన్న శివసేన, అకాలీదళ్ లాంటివారిని కూడా భాజపా నాయకత్వం ఏం చేసిందో చూశాం.అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటివి జరగడం దురదృష్టకరం. కేంద్రంలో, రాష్ట్రాల్లో కొత్తగా అధికారంలోకి వచ్చినవారు ప్రభుత్వ విధానాలను మార్చడం సహజం. అందులో భాగంగానే దిల్లీ ప్రభుత్వం మద్యంపై కొత్త విధానం తెచ్చింది. గత పదేళ్లలో కేంద్ర ప్రభుత్వమూ ఎన్నో విధానాలను మార్చింది.విధానాలు మారినప్పుడు ఆకర్షణీయంగా ఉంటే ప్రైవేటు వ్యక్తులు వచ్చి వ్యాపారాలు చేస్తుంటారు. అందువల్ల ఆ ప్రభుత్వ విధానాలపై ఇలా కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం సరికాదు. మహిళ అని కూడా చూడకుండా తెలంగాణ బిడ్డను ఇబ్బందులు పెడుతున్నారు. తెలంగాణ ప్రజలు ఈ పరిణామాలను చూసి కేసీఆర్‌కు అండగా ఉండాలని కోరుకుంటున్నా" అని నామా నాగేశ్వరరావు అన్నారు.సురేశ్‌రెడ్డి మాట్లాడుతూ "కవిత కేసులో ఆమెకు డబ్బు ముట్టినట్లు గానీ, ఆమె వేరేవారికి ఇచ్చినట్లు గానీ ఆధారాలు లేవు. మాకు న్యాయవ్యవస్థలపై సంపూర్ణ విశ్వాసం ఉంది.. అంతిమంగా న్యాయం జరుగుతుందని నమ్ముతున్నాం. ఒక మహిళను సూర్యాస్తమయం తర్వాత అరెస్టు చేయడం అంటే వారిని అవమానించడమే.

తెలంగాణ ఉద్యమ సమయంలో భారాస (నాడు తెరాస)ను అంతం చేయడానికి అప్పటి అధికారపక్షాలు కుట్ర పన్నినా ఎదుర్కొని కేసీఆర్ నిలబడ్డారు. ఇప్పుడు కూడా ఆ కుట్రలను తిప్పికొడతారు" అని అన్నారు. రవిచంద్ర మాట్లాడుతూ "కవిత అరెస్టు అక్రమం.. లోక్‌సభ ఎన్నికల ముందు భారాసను బద్నాం చేసి లబ్ధి పొందాలనుకున్న భాజపా కుట్రలకు తెలంగాణ ప్రజలు బుద్ధిచెబుతారు" అని పేర్కొన్నారు.

## పంట నష్టపరిహారం చెల్లించాలి: పల్లా

**మార్చి22(జర్నలిస్ట్ వార్త) హైదరాబాద్:** రాష్ట్రంలో అకాల వర్షాలు, వడగళ్ల కారణంగా 2 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, ఉత్తర తెలంగాణలో పంట నష్టం ఎక్కువగా ఉందని భారాస ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి అన్నారు.ప్రభుత్వం స్పందించి వెంటనే పంట నష్టపరిహారాన్ని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం విలేకరుల సమావేశంలో పల్లా మాట్లాడుతూ.. "సీఎం, వ్యవసాయ శాఖ మంత్రి కనీసం పంట నష్ట తీవ్రతపై అంచనా వేయలేదు. రైతులను పరామర్శించలేదు. భారాస హయంలో అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు కొత్త జీవో తెచ్చి ఎకరాకు రూ.10 వేల చొప్పున చెల్లించాం. ఎండాకాలంలో కూడా సాగునీరు ఇచ్చాం. ఇప్పుడు సమ్మక్క బ్యారేజ్ దగ్గర నీళ్లను ఎందుకు ఎత్తడం లేదు?" అని ప్రశ్నించారు.



# బాధిత కుటుంబాన్ని

## పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి,మార్చి22(జర్నలిస్ట్ వార్త):** రాయపర్తి మండలం మహబూబ్ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాటిపెల్లి రాజు తండ్రీ సమ్మయ్య అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి ఆదేశాల మేరకు తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మృత దేహానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ పరామర్శలో యూత్ అధ్యక్షులు ఎండి మహమూద్, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ ఇల్లందుల భగవాన్, సీనియర్ నాయకులు సమ్మయ్య, ఎంపిటిసి చిక్కొండ రజిత వీరస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షులు మొగిలి, యూత్ నాయకులు కందుకూరి కృష్ణ, మైనోధిన్, పైడి తదితరులు పాల్గొన్నారు.

# అధిష్ఠానం ఆదేశిస్తే పోటీకి ఆలోచిస్తాం

## భువనగిరి స్థానంపై ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్య

**మార్చి22(జర్నలిస్ట్ వార్త):** మునుగోడు, భువనగిరి లోక్‌సభ స్థానం కోసం తాము ప్రయత్నించడం వల్లే పెండింగ్‌లో ఉందని కొందరు రాజకీయంగా దుష్ప్రచారం చేస్తున్నారని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.కనీసం తాము ఎంపీ సీటు కోసం దరఖాస్తు కూడా చేసుకోలేదని, ఒకవేళ అధిష్ఠానం పోటీ చేయమని ఆదేశిస్తే అప్పుడు ఆలోచన చేస్తామని చెప్పారు. నల్గొండ జిల్లా మునుగోడులో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్వేలు చేయించి గెలిచే అభ్యర్థులకు టికెట్ ఇవ్వాలనే అభిప్రాయాన్ని అధిష్ఠానానికి చెప్పామే తప్ప పదవుల కోసం పాకులాడే వ్యక్తులం కాదన్నారు. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఛైర్మన్‌గా లక్ష్మి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేశారన్నారు.కోమటిరెడ్డి లక్ష్మికి ఎంపీ టికెట్ ఇస్తే గెలిచే అవకాశం ఉన్నట్లుగా పార్టీలకు అతీతంగా ప్రజల్లో చర్చ జరుగుతోందన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 12 నుంచి 14 ఎంపీ స్థానాలు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అన్నింటికన్నా భువనగిరిలో అత్యధిక మెజారిటీ తెచ్చే బాధ్యత తమదేనన్నారు. మంత్రివర్గంలో కీలక పదవి ఇస్తామని అధిష్ఠానం మాటిచ్చిందని, ఆలస్యమైనా పదవి రావడంపై పూర్తి నమ్మకం ఉందని రాజగోపాల్‌రెడ్డి అన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్‌ను విడదీయాలని కొందరు కుట్రలు చేస్తున్నారని, కానీ ప్రాణం ఉన్నంతవరకూ కలిసే ఉంటామని పేర్కొన్నారు.

# శాసనమండలి ఛైర్మన్‌కు భారాస ఎమ్మెల్సీల ఫిర్యాదు



**మార్చి22(జర్నలిస్ట్ వార్త) హైదరాబాద్:** భారాస పార్టీ నుంచి ఎన్నికై కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్సీలు పట్నం మహేందర్‌రెడ్డి, కూసుకుంట్ల దామోదర్‌రెడ్డిపై అనర్హత వేటు వేయాలని భారాస ఎమ్మెల్సీలు కోరారు.ఈ మేరకు జూబ్లీహిల్స్‌లోని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి నివాసంలో శుక్రవారం రాత్రి ఆయన్ను కలిసి ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. అనంతరం భారాస ఎమ్మెల్సీలు మీడియాతో మాట్లాడుతూ "కేసీఆర్ ఆదేశాల మేరకు శాసనమండలి ఛైర్మన్‌ను కలిశాం. మహేందర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డిలపై ఫిరాయింపు నిరోధక చట్టం ప్రకారం అనర్హత వేటు వేయాలని కోరాం. అవసరమైన సాక్ష్యాధారాలను సమర్పించాం. ఛైర్మన్ మా ఫిర్యాదుపై సానుకూలంగా స్పందించారు. ఇద్దరు ఎమ్మెల్సీలపై అనర్హత వేటు వేస్తారని భావిస్తున్నాం" అని తెలిపారు. మండలి ఛైర్మన్ గుత్తాను కలిసిన వారిలో ఎమ్మెల్సీలు ఎంఎస్ ప్రభాకర్‌రావు, యాదవరెడ్డి, శేరి సుభాష్‌రెడ్డి, భారాస ఎల్పీ కార్యాలయం కార్యదర్శి ఎం.రమేశ్‌రెడ్డి, తదితరులున్నారు.

# కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం దుర్మార్గం

## ప్రొఫెసర్ కోదండరాం

**మార్చి22(జర్నలిస్ట్ వార్త) హైదరాబాద్:** గుజరాత్ నేరస్థులను అందలం ఎక్కిస్తూ... ప్రభుత్వ పాఠశాలలను అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దిన దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం దుర్మార్గమని తెజస అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం విమర్శించారు.తెలంగాణలోనూ ప్రభుత్వ విద్యావ్యవస్థను అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ విద్యావంతుల వేదిక హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 'ఉద్యమ ఆకాంక్షలు- విద్యా ప్రమాణాలు - ప్రభుత్వ కర్తవ్యాలు' అనే అంశంపై శుక్రవారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో సదస్సు నిర్వహించారు. కోదండరాం మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యావ్యవస్థను గత భారాస ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని..బలోపేతం చేసే దిశగా ప్రస్తుత సర్కారు ముందుకు సాగుతోందన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. భాజపా, ఆర్ఎస్ఎస్‌లు విద్యారంగంపై దాడి చేస్తున్నాయని.. అశాస్త్రీయ విషయాలను విద్యా వ్యవస్థలో చొప్పిస్తున్నాయని ఆరోపించారు. ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వర్‌రావు, వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిప్పర్తి యాదయ్య తదితరులు పాల్గొన్నారు

# మెక్సికన్ మాజీ మోడల్ ను పెళ్లాడిన జొమాటో సీఈవో దీపిందర్ గోయల్





**మార్చి22(జర్నలిస్ట్ వార్త) హైదరాబాద్:** ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ జొమాటో సీఈవో దీపిందర్ గోయల్ (41) ఓ విదేశీ భామను పెళ్లాడారు. ఆయన ఓ మెక్సికన్ మాజీ మోడల్, మహిళా వ్యాపారవేత్త గ్రేసియా మున్యోజ్ ను వివాహం చేసుకున్నారు. జొమాటో సీఈవో దీపిందర్ గోయల్, గ్రేసియాల వివాహం చాలారోజుల కిందటే జరిగిందని సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. అంతేకాదు, వీరిద్దరూ గత ఫిబ్రవరిలోనే హనీమూన్ కు కూడా వెళ్లొచ్చారట. దీనిపై గ్రేసియా తన ఇన్ స్టాగ్రామ్ ప్రొఫైల్ లో క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం భారత్ లో నా ఇంట్లో ఉన్నాను అని పేర్కొన్నారు. గ్రేసియా గతంలో టెలివిజన్ వ్యాఖ్యాతగా పనిచేశారు. 2022లో అమెరికాలో నిర్వహించిన మెట్రోపాలిటన్ ఫ్యాషన్ వీక్ లో విజేతగా నిలిచారు. గ్రేసియా ప్రస్తుతం ఓ లగ్జరీ ఉపకరణాల స్టార్టప్ ను నడిపిస్తున్నారు.

ఆమె ఈ ఏడాది జనవరిలోనే భారత పర్యటనకు వచ్చారు. ఢిల్లీలో తాను సందర్శించిన ప్రదేశాలను ఆమె సోషల్ మీడియాలో పంచుకున్నారు. కాగా, జొమాటో సీఈవో దీపిందర్ గోయల్ కు ఇది రెండో పెళ్లి. ఆయన గతంలో ఐఐటీ ఢిల్లీలో తన సహాధ్యాయి కాంచన్ జోషిని పెళ్లాడారు.

## సమ్మర్‌లో పెరగనున్న విమాన సర్వీస్‌లు

ఈ వేసవిలో దేశీయ విమానయాన సంస్థలు వారానికి 24,275 సర్వీస్‌లు నడపనున్నాయి. మార్చి 31 నుంచి వేసవి షెడ్యూల్ ప్రారంభమై అక్టోబర్ 26 వరకు కొనసాగనుంది. గత సంవత్సరం ఇదే కాలంలో నడిపించిన సర్వీస్‌ల కంటే ఈ సారి 6 శాతం పెరిగాయి. ప్రస్తుతం మార్చి 30 కొనసాగనున్న వింటర్ షెడ్యూల్‌తో పోల్చితే సమ్మర్‌లో కేవలం 2.30 శాతం మాత్రమే సర్వీస్‌లు పెరిగాయని డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) తెలిపింది. ఇండిగో, ఎయిర్ ఇండియా, విస్తారా ఈ సారి ఎక్కువ విమాన సర్వీస్‌లను నడిపించనున్నాయి. స్పైస్ జెట్ మాత్రం వేసవిలో సర్వీస్‌లను వింటర్ కంటే తగ్గించుకుంది. దేశీయ విమానయాన సంస్థలు ఈ వేసవిలో 37 దేశాలకు సర్వీస్‌లను నడిపించనున్నాయి. విదేశీ విమానయాన సంస్థలు మన దేశంలోని 27 విమానాశ్రాయాలకు సర్వీస్‌లు నడిపించనున్నాయి. మన దేశ విమానయాన సంస్థలు వారానికి 1,922 అంతర్జాతీయ సర్వీస్‌లు నడిపించనున్నాయి. గత సమ్మర్ కంటే ఇవి 5.1 శాతం ఎక్కువ. ప్రస్తుతం కొనసాగుతున్న వింటర్ షెడ్యూల్‌లో 1,892 సర్వీస్‌లు నడుస్తున్నాయి. దీంతో పోల్చితే వేసవిలో 1.6 శాతం సర్వీస్‌లు పెరగనున్నాయి. ఈ మార్చి 28 నుంచి అంతర్జాతీయ సర్వీస్‌లు ప్రారంభించిన అకాశ ఎయిర్ ఇంకా వేసవి షెడ్యూల్‌ను డీజీసీఏకి సమర్పించలేదు. దేశంలోని 125 విమానాశ్రయాల నుంచి దేశీయంగా వారానికి 24,275 సర్వీస్‌లు నడుస్తాయని డీజీసీఏ తెలిపింది. వీటిలో కొత్తగా అజంగఢ్, అలీఘర్, చిత్రకూట్, గోండియా, జల్గావ్, మొరాదాబాద్, పిథోరఘర్ విమానాశ్రయాలు కొత్తవని తెలిపింది. దేశంలో అతి పెద్ద ఎయిర్‌లైన్ సంస్థ ఇండిగో వారానికి 13,050 సర్వీస్‌లు నడిపించనుంది. ఈ సారి ఎయిర్ ఇండియా వీక్లీ సర్వీస్‌లు 4.59 శాతం పెంచుకుని 2,278 సర్వీస్‌లను నడిపించనుంది.

# ‘బీఈ’ లో కలరా టీకా ఉత్పత్తి అందరికి అందుబాటులో వాక్సిన్లు

**మార్చి22(జర్నలిస్ట్ వార్త) హైదరాబాద్:**

హైదరాబాద్‌కి చెందిన బయోలాజికల్-ఈ సంస్థ మరో కొత్త వ్యాక్సిన్ ఉత్పత్తిని ప్రారంభించనున్నది. ఓరల్ కలరా వ్యాక్సిన్ ఉత్పత్తి కోసం అంతర్జాతీయ వ్యాక్సిన్ ఇన్స్‌టిట్యూట్ (ఐవీఐ), బీఈ మధ్య ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. బీఈ సంస్థకు ఓసీ-వీఎస్‌కు చెందిన టెక్నాలజీని ఐవీఐ సంస్థ ట్రాన్స్‌ఫర్ చేస్తున్నది. సురక్షితమైన, సమర్థవంతమైన, అందరికీ అందుబాటులో ఉండే రీతిలో ఐవీఐ సంస్థ వ్యాక్సిన్లను ఉత్పత్తి చేస్తుంటుంది. అయితే నోటి ద్వారా వేసుకునే కలరా వ్యాక్సిన్ ఉత్పత్తి కోసం గత ఏడాది నవంబర్‌లో ఐవీఐ, బీఈ మధ్య లైసెన్స్ అగ్రిమెంట్ జరిగింది. ఆ ఒప్పందం ఆధారంగా నేటి నుంచి ఐవీఐ సంస్థ టెక్నాలజీ బదిలీ ప్రారంభించింది. బయోలాజికల్ ఈ సంస్థకు చెందిన ల్యాబరేటరీల్లో ఆ టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా కలరా వ్యాధి విస్తరిస్తున్నదని, ఈ నేపథ్యంలో అతి తక్కువ ధరకే వ్యాక్సిన్ తయారు చేయాలన్న సంకల్పంతో ఐవీఐ, బీఈ సంస్థలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. టీకా తయారీ కోసం జరిగే టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ 2025 నాటికి ముగుస్తుందని బీఈ సంస్థ తన ప్రకటనలో వెల్లడించింది. ఇండియాతో పాటు అంతర్జాతీయ మార్కెట్‌కు కావాల్సిన కలరా వ్యాక్సిన్‌ను బీఈ సంస్థే ఉత్పత్తి చేయనున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. పేదరికంతో ముడిపడి ఉన్న కలరా లాంటి కొన్ని ఇన్‌ఫెక్షన్



వ్యాధులను నియంత్రించేందుకు తాము బీఈ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఐవీఐ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జీరోమ్ కిమ్ తెలిపారు. కలరా టీకా ఉత్పత్తి కోసం ఐవీఐతో ఒప్పందం కుదుర్చుకోవడం సంతోషకరంగా ఉందని బయోలాజికల్ ఈ సంస్థ ఎండీ మహిమ ధాట్ల తెలిపారు. కేవలం వ్యాధులను నియంత్రించడమే మా లక్ష్యం కాదు అని, ఐవీఐతో ఒప్పందం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఆ టీకాలను అందుబాటులోకి తీసుకురావడం తమ ఉద్దేశం అని మహిమ పేర్కొన్నారు.

# ఏప్రిల్ 1 నుంచి క్రెడిట్ కార్డుల కొత్త రూల్స్

**మార్చి22(జర్నలిస్ట్ వార్త) హైదరాబాద్:**

కొత్త ఆర్థిక సంవత్సరంలో క్రెడిట్ కార్డుల విషయంలో కొన్ని మార్పులు రానున్నాయి. ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, యస్ బ్యాంకక్ వంటి ప్రధాన బ్యాంక్‌లు లాంజ్ యాక్సెస్, రివార్డ్ పాయింట్ల విషయంలో మార్పులు తీసుకువస్తున్నాయి. దీనిపై ఆయా బ్యాంక్‌లు కార్డుదారులకు సమాచారం అందించాయి. ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంక్ ఎస్‌బీఐ క్రెడిట్ కార్డుల రివార్డ్ పాయింట్ల విధానంలో మార్పులు చేసింది. ఇప్పటి వరకు అద్దె చెల్లింపులపై రివార్డ్ పాయింట్లను అందిస్తున్న బ్యాంక్ ఇకపై ఈ చెల్లింపులకు రివార్డు పాయింట్లను నిలిపివేసింది. ఏప్రిల్ 1 నుంచి ఈ నిబంధనలు వర్తించనున్నాయి. ఎస్‌బీఐ అందిస్తున్న అన్ని అరుమ్, ఎస్‌బీఐ కార్ట్ ఎలైట్, సింప్లీ క్లిక్ కార్డులు వినియోగిస్తున్న వారికి ఈ కొత్త నిబంధన వర్తించ నుంది. ఐసీఐసీఐ బ్యాంక్ కూడా కాంప్లిమెంటరీ ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్ విషయంలో నిబంధనలను సవరించింది. రానున్న త్రైమాసికంలో ఈ సదుపాయం పొందాలంటే అంతకు ముందు త్రైమాసికంలో కనీసం 35,000 ఖర్చు చేయాల్సి ఉంటుంది. కోరల్ క్రెడిట్ కార్డు, మేక్ మై ట్రిప్, ప్లాటినం క్రెడిట్ కార్డుతో పాటు అన్ని రకాల కార్డులకు ఈ నిబంధన



వర్తిస్తుందని తెలిపింది. యస్ బ్యాంక్ కూడా లాంజ్ యాక్సెస్‌లో నిబంధనలను సవరించింది.అంతకు ముందు త్రైమాసికంలో 10,000 వ్యయం చేసిన వారికి లాంజ్ యాక్సెస్ ఇవ్వనుంది. యాక్సిస్ బ్యాంక్ మాగ్నస్ క్రెడిట్ కార్డుపై రివార్డ్ పాయింట్ల, లాంజ్ యాక్సెస్‌తో పాటు వార్షిక రుసుములో కీలక మార్పులు చేసింది. బీమా, గోల్డ్ ఆభరణాలు, ఇంధనం కోసం క్రెడిట్ కార్డు ద్వారా జరిపే చెల్లింపులపై ఇక నుంచి ఎలాంటి రివార్డు పాయింట్ల ఇవ్వడంలేదని తెలిపింది. ఎయిర్ పోర్టు లాంజ్ యాక్సెస్ పొందాలంటే మూడు నెలల్లో కనీసం 50,000 ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఒక క్యాలెండర్ సంవత్సరంలో దేశీయ, అంతర్జాతీయ లాంజ్‌ల్లోకి కాంప్లిమెంటరీ గెస్ట్ సందర్శనల సంఖ్యను కూడా ఏడాదికి 8 నుంచి 4కు తగ్గించింది. ఏప్రిల్ 20 నుంచి కొత్త మార్పులు అమల్లోకి వస్తాయని యాక్సెస్ బ్యాంక్ తెలిపింది.

# రూ. 24.75 కోట్ల ఆటగాడు... ఎన్ని వికెట్లు తీస్తాడంటే?!


**మార్చి22(జర్నలిస్ట్ వార్త) హైదరాబాద్:**

ఐపీఎల్-2024 సందడి మొదలైపోయింది. పొట్టి ఫార్మాట్‌లోని మజాను అందించేందుకు ఆటగాళ్లు.. ఆస్వాదించేందుకు అభిమానులూ సిద్ధమైపోయారు. చెపాక్ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్- రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మధ్య మ్యాచ్‌తో శుక్రవారం (మార్చి 22) ఈవెంట్‌కు తెరలేవనుంది. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్, ఐపీఎల్ కామెంటేటర్ స్టీవ్ స్మిత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. సహచర ఆటగాడు మిచెల్ స్టార్క్ ఐపీఎల్-2024లో కచ్చితంగా సత్తా చాటుతాడంటూ.. తాజా ఎడిషన్‌లో ఎన్ని వికెట్లు తీయగలడో అంచనా వేశాడు. కాగా వన్డే వరల్డ్‌కప్-2023లో అదరగొట్టిన మిచెల్ స్టార్క్ దాదాపు ఎనిమిదేళ్ల విరామం తర్వాత క్యాష్ రిచ్ లీగ్‌లో పునరాగమనం చేయనున్నాడు. వేలంలో భాగంగా కోల్‌కతా నైట్ రైడర్స్ అతడి కోసం పోటీ పడి ఏకంగా రూ. 24.75 కోట్లు ఖర్చు చేసింది. ఫలితంగా ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధరకు అమ్ముడుపోయిన ఆటగాడిగా ఈ పేస్ బౌలర్ నిలిచాడు. దీంతో మిచెల్ స్టార్క్‌పై అంచనాలు కూడా అదే స్థాయిలో పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో ఈఎస్‌పీఎన్‌క్రిక్‌ఇన్ఫో షోలో మాట్లాడిన ఆసీస్ మాజీ సారథి స్టీవ్ స్మిత్‌కు స్టార్క్ గురించి ప్రశ్న ఎదురైంది. ఇందుకు బదులిస్తూ.. “నాకు తెలిసి అతడు కొత్త బంతితో కచ్చితంగా మ్యాజిక్ చేయగలడు. ముఖ్యంగా డెత్ ఓవర్లలో అతడే బౌలింగ్ చేస్తాడు కాబట్టి వికెట్లు తీసే అవకాశం ఉంటుంది. ఈసారి స్టార్క్ 30 వికెట్లు తీస్తాడని అనుకుంటున్నా” అని స్మిత్ అంచనా వేశాడు. కాగా ఐపీఎల్‌లో ఒక ఎడిషన్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా డ్వేన్ బ్రావో, హర్షల్ పటేల్ సంయుక్త రికార్డు



సాధించారు. 2013లో సీఎస్‌కే తరఫున బ్రావో.. 2021లో ఆర్సీబీ తరఫున హర్షల్ పటేల్ 32 వికెట్లు తీశారు. 2020లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆడిన సౌతాఫ్రికా స్టార్ కగిసో రబడ 30 వికెట్లతో రెండోస్థానాన్ని ఆక్రమించాడు. ఇదిలా ఉంటే కేకేఆర్ తాజా సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మార్చి 23న తమ తొలి మ్యాచ్ ఆడనుంది.

# అభిమానుల ఆశలపై నీళ్లు.. స్టేడియంలోకి ఇవేవీ తీసుకెళ్లొద్దట!



**మార్చి22(జర్నలిస్ట్ వార్త) హైదరాబాద్:**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ పదిహేడో సీజన్ మరికొన్ని గంటల్లో షురూ కానుంది. ఆరంభ పోరు కోసం ఉత్సాహంగా ఎదురుచూస్తున్న అభిమానుల ఆశలపై చెపాక్ స్టేడియం నిర్వాహకులు నీళ్లు చల్లారు. స్టేడియంలో మ్యాచ్ చూసేందుకు సిద్ధమవుతున్న ఫ్యాన్స్‌పై భారీ ఆంక్షలు విధించారు. కారు పార్కింగ్‌కు స్థలం లేదని తేల్చి చెప్పడమే కాకుండా.. స్టేడియానికి వచ్చేందుకు ప్రజా రవాణాను ఆశ్రయించాలని సూచించారు. బస్సులు లేదంటే బైక్‌లపై స్టేడియానికి చేరుకోవాలని ఆర్సీబీ, సీఎస్కే అభిమానులను కోరారు. అంతేకాదు హెడ్‌ఫోన్స్, బ్యాక్‌ప్యాక్స్‌తో పాటు బాటిళ్లు వంటి పలు వస్తువులకు అనుమతి లేదని స్పష్టం చేశారు. నిషేధిత వస్తువుల జాబితాలో ఏమేం ఉన్నాయంటే..?

**ఇవి తీసుకెళ్లొద్దు..**

హెల్మెట్, ఆల్కహాల్, క్యాన్లు, పవర్ బ్యాంక్స్, బాటిళ్లు, టిఫిన్లు, గొడుగులు, కుర్చీలు, స్టూళు ్లు, పటాకులు, పర్ఫ్యూమ్, బెలూన్స్, పెన్నులు, పెన్సిళ్లు, స్టేట్ బోర్డు, రేడియో, బ్యాక్‌ప్యాక్స్, హెడ్‌ఫోన్స్, ల్యాప్‌టాప్, పెంపుడు జంతువులు, సిరంజీలు, పదునైన వస్తువులు. ఎట్టి పరిస్థితుల్లోనూ స్టేడియంలోకి వీటిని అనుతించమని చెపాక్ స్టేడియం ప్రకటన విడుదల చేసింది. అసలే నీటి కరువుతో అల్లాడుతున్న అభిమానులు ఐపీఎల్‌తో రిలాక్స్ అవుదామనుకున్నారు. కానీ, చెపాక్ స్టేడియం నిర్వాహకులు పలు వస్తువులపై నిషేధం విధించడంతో వాళ్ల ఆశలపై నీళ్లు చల్లినట్టు అయింది.

**విజయోత్సాహం ఎవరిదో..?**

ఐపీఎల్ ఆరంభ పోరులో డిఫెండింగ్ చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్లు టోర్నీ అమీతుమీ తేల్చుకోనున్నాయి. చెపాక్ స్టేడియంలో రాత్రి 800 గంటలకు మ్యాజ్ జరుగనుంది. రుతురాజ్ గైక్వాడ్ సారథిగా తొలి మ్యాచ్ ఆడనుండగా.. విజయంతో టోర్నీని ఆరంభించాలని ఆర్సీబీ భావిస్తోంది.

# అభిమానులకు ఆర్సీబీ క్షమాపణ.. డబ్బు తిరిగి ఇచ్చేస్తాం

**మార్చి22(జర్నలిస్ట్ వార్త) హైదరాబాద్:**

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంఛైజీ తమ అభిమానులకు క్షమాపణ చెప్పింది. ఆర్సీబీ అన్‌బాక్స్ ఈవెంట్ సందర్భంగా కలిగిన అసౌకర్యానికి చింతిస్తూ డబ్బు తిరిగి చెల్లిస్తామని ప్రకటించింది. కాగా ప్రతి ఏడాది ఐపీఎల్ సీజన్ ఆరంభానికి ముందు ఆర్సీబీ అన్‌బాక్స్ ఈవెంట్ పేరిట కార్యక్రమం నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా మార్చి 19న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో అట్టహాసంగా ఈవెంట్ నిర్వహించింది. విరాట్ కోహ్లి సహా ఆర్సీబీ స్టార్లు, వుమెన్ ప్రీమియర్ లీగ్-2024లో చాంపియన్‌గా నిలిచిన ఆర్సీబీ మహిళా జట్టు.. ఇతర సెలబ్రిటీలు పాల్గొన్నారు. ఈ ఈవెంట్‌లో ఆర్సీబీ తమ పేరు, లోగో మార్పులతో పాటు కొత్త జెర్సీని కూడా విడుదల చేసింది. అయితే, ఈ ఈవెంట్‌ను ఆర్సీబీ వెబ్‌సైట్, యాప్‌లో ప్రత్యక్షంగా వీక్షించాలంటే రూ. 99 చెల్లించాలని నిబంధన విధించింది. అయినప్పటికీ చాలా మంది అభిమానులు డబ్బు చెల్లించి ఈవెంట్‌ను చూసేందుకు సిద్ధమయ్యారు.

**అక్కడ ఫ్రీగా స్ట్రీమింగ్**

కానీ.. ప్రసారంలో ఇబ్బందులు తలెత్తడంతో తమ అధికారిక యూట్యూబ్ చానెల్‌లో లైవ్ స్ట్రీమింగ్ చేసింది. దీంతో డబ్బు చెల్లించిన వాళ్లు.. “ఇదేం పద్ధతి” అంటూ ఆర్సీబీ తీరుపై మండిపడ్డారు. ఈ నేపథ్యంలో క్షమాపణ కోరుతూ ఆర్సీబీ ప్రకటన విడుదల చేసింది.

**మీ డబ్బులు రీఫండ్ చేస్తాం**

“ప్రియమైన ఆర్సీబీ అభిమానులారా.. పెద్ద ఎత్తున ఈ ఈవెంట్‌కు డిమాండ్ ఏర్పడిన నేపథ్యంలో లైవ్ స్ట్రీమింగ్ విషయంలో ఇబ్బందులు తలెత్తాయి. ఫలితంగా అంతరాయం కలిగింది. అందుకే మీ డబ్బులు రీఫండ్ చేయాలని నిర్ణయించాం. ఇప్పటికే ఆ ప్రక్రియ కూడా మొదలుపెట్టేశాం. రానున్న ఏడు రోజుల్లో మీ డబ్బు మీ అకౌంట్లకు చేరుతుంది. మాతో సహకరించినందుకు



ధన్యవాదాలు. తదుపరి ఇలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటాం” అని ఆర్సీబీ గురువారం తెలిపింది. కాగా ఈరోజు(మార్చి 22)న ఐపీఎల్-2024 ఎడిషన్ ఆరంభం కానున్న విషయం తెలిసిందే. చెపాక్ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్- రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మధ్య మ్యాచ్‌తో ఈ టోర్నీకి తెరలేవనుంది. కొత్త కెప్టెన్ రుతురాజ్‌గైక్వాడ్ సారథ్యంలో చెన్నై.. ఫాఫ్ డుప్లెసిస్ బృందంతో తలపడనుంది.

# ఇంట్రెస్టింగ్ గా 'బహుముఖం' ట్రైలర్!

హర్షివ్ కార్తీక్ ప్రధాన పాత్రలో నటిస్తూ, దర్శకనిర్మాతగా తెరకెక్కించిన చిత్రం 'బహుముఖం'. 'గుడ్, బ్యాడ్ ది యాక్టర్' అనేది దీనికి ట్యాగ్ లైన్. ఇప్పటికే విడుదలైన ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ అందరిలో ఆసక్తిని కలిగించింది. ఓవైపు శివుడి అవతారంలో, మరోవైపు మోడరన్ యువకుడి లుక్ లో హీరోని ప్రెజెంట్ చేయడం కొత్తగా అనిపించింది. ఆ తర్వాత వచ్చిన టీజర్ కూడా ఆడియన్స్ ను ఆకట్టుకుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ మూవీ ట్రైలర్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. 'బహుముఖం' ట్రెయిలర్ కథానాయకుడిలోని భిన్నమైన కోణాల్ని ఆవిష్కరిస్తూ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. చిన్నప్పటి నుంచీ యాక్టర్ అవ్వాలని కలలు కనే ఓ యువకుడు.. తన డ్రీమ్ ను నిజం చేసుకోవడానికి తన ప్రయాణాన్ని మొదలు పెడతాడు. ఈ క్రమంలో ఎన్నో అవమానాలను ఎదుర్కొంటాడు. ఆడిషన్స్ లో 'నువ్వు పెయిన్ కిల్లర్ వి కాదమ్మా, సైకో కిల్లర్ వి' అంటూ అతన్ని నిరుత్సాహపరచడాన్ని మనం ట్రైలర్ లో చూడొచ్చు. "కష్టమైనా మనసు పెట్టి చెయ్యి.. నిజమైన నటన అంటే నటించడం కాదు, జీవించడం" అంటూ ఒకతను హిత బోధ చేసిన తర్వాత హీరో లైఫ్ మరో టర్న్ తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో అతను జైలుకు కూడా వెళ్లినట్లు ట్రైలర్ లో చూపించారు. "దేవుడా నేనిప్పుడు





ఎలా పెర్ఫార్మ్ చెయ్యను.. నువ్ నిజంగా ఉంటే నన్ను సైకోలా మార్చెయ్యవా" అని వేడుకోవడంతో అసలు ఈ సినిమా కథేంటి? అని తెలుసుకోవాలనే ఆసక్తి కలుగుతుంది. 'ఎన్ని రోజులని ఇలా నిజాన్ని దాస్తావ్?' అని ప్రశ్నించడాన్ని బట్టి చూస్తే, అతను ఏదో రహస్యాన్ని దాచిపెడుతున్నట్లుగా తెలుస్తోంది. ఇక చివర్లో 'ఇది హరికథ బుర్రకథ కాదు.. ఇది నిజమైన కథ, జరిగిన కథ.. నా కథ' అంటూ స్టేజ్ మీద హీరో చేసే పెర్ఫార్మెన్స్ హైలైట్ గా నిలిచింది. అతని అసలు సమస్య ఏంటి? చివరకు తన కలను నెరవేర్చుకున్నాడా లేదా? మధ్యలో హీరోయిన్ తో లవ్ స్టోరీ ఏమైంది? అనేది తెలియాలంటే 'బహుముఖం' సినిమా విడుదలయ్యే వరకూ ఆగాల్సిందే. ఓవరాల్ గా 'బహుముఖం' అనేది డిఫరెంట్ కాన్సెప్ట్ తో, ఊహించని మలుపులతో తెరకెక్కిన సైకలాజికల్ సస్పెన్స్ థ్రిల్లర్ అని ట్రెయిలర్ ని బట్టి అర్థమవుతోంది. టైటిల్ కి తగ్గట్టుగానే హీరో హర్షివ్ కార్తీక్ తనలోని మల్టీ షేడ్స్ ను తెర మీద ఆవిష్కరించాడు. దీనికి విజువల్స్, బ్యాగ్రౌండ్ స్కోర్, సౌండింగ్ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఇందులో స్వర్ణిమా సింగ్, మరియా మర్టినోవా ఇతర ప్రధాన పాత్రలు పోషించారు. మొత్తం విదేశాల్లోనే షూటింగ్ జరుపుకున్న పక్కా తెలుగు సినిమా 'బహుముఖం' అని మేకర్స్ ప్రకటించారు. అట్లాంటా, మాకాన్, కాంటన్, జార్జియా, యుఎస్ఏ పరిసర ప్రాంతాలలో ఈ మూవీ చిత్రీకరణ జరిగినట్లు తెలుస్తోంది. క్రిస్టల్ మౌంటైన్స్ ప్రొడక్షన్స్ పతాకంపై హర్షివ్ కార్తీక్ ఈ చిత్రాన్ని నిర్మించాడు. అరవింద్ రెడ్డి సహ నిర్మాతగా వ్యవహరించారు. దీనికి ల్యూక్ ఫ్లెచర్ సినిమాటోగ్రాఫర్ గా వర్క్ చేశారు. హర్షివ్ కార్తీక్ కలిసి డైలాగ్స్ అందించిన ఈ సినిమాకు.. ఫణి కళ్యాణ్ సంగీతం సమకూర్చారు. ప్రముఖ సంగీత దర్శకుడు శ్రీ చరణ్ పాకాల బ్యాగ్రౌండ్ మ్యూజిక్ కంపోజ్ చేశారు. గ్యారీ బిహెచ్, హర్షివ్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహించారు. 'బహుముఖం' చిత్రాన్ని ఏప్రిల్ 5న థియేటర్లలో విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు

# అనుష్క శర్మతో నెట్ ఫ్లిక్స్ గొడవ!




నెట్ ఫ్లిక్స్ ఇండియా-క్లీన్ స్లేట్ ఫిల్మ్స్ భాగస్వామ్యం గురించి చెప్పాల్సిన పనిలేదు. ఇప్పటివరకూ ఎన్నో సినిమాలు తెకెక్కాయి. బుల్‌బుల్..కాలా.. కోహ్రా లాంటి సందేశాత్మక సినిమాల్ని ఈ రెండు సంస్థలే నిర్మించాయి. ప్రస్తుతం అనుష్క శర్మ ప్రధాన పాత్ర చక్దా ఎక్స్ ప్రెస్ కూడా నిర్మిస్తున్నాయి. దీంతో పాటు ఆఫ్గానీ స్నో కూడా తెరకెక్కుతోంది. ప్రస్తుతం ఈ రెండు నిర్మాణ దశలో ఉన్నాయి . అయితే తాజాగా నెట్ ఫ్లిక్స్- క్లీన్ స్లేట్ సంస్థలు తమ భాగస్వామ్యాన్ని రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించాయి. చక్దా ఎక్స్ ప్రెస్%--% బడ్జెట్ విషయంలో రెండు సంస్థల మధ్య ఈ నిర్ణయం తీసుకున్నట్లు బాలీవుడ్ మీడియా లో కథనాలు వైరల్ అవుతున్నాయి. దీంతో ఇప్పుడీ రెండు సినిమాల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ఈ రెండు సినిమాలు షూటింగ్ పూర్తి చేసుకుని నిర్మాణానంతర పనుల్లో ఉన్నాయి. అవి ఇంకా పూర్తి కాలేదు. దీంతో ఈ రెండు సినిమాలు ఇప్పట్లో రిలీజ్ కావని తెలుస్తోంది. బడ్జెట్ విషయంలో రెండు సంస్థల మధ్య అండర్ స్టాండింగ్ కుదిరే వరకూ తాత్కాలికంగా వాటిని పక్కనబెట్టినట్లేనని తెలుస్తోంది. క్లీన్ స్లేట్ ఫిల్మ్స్ ని బాలీవుడ్ కి పరిచయం చేసింది అనుష్క శర్మ. ఆమె సోదరుడు కర్ణేష్ శర్మతో కలిసి 2013లో ఈ సంస్థని ప్రారంభించింది అనుష్క. అప్పటి నుంచి నెట్ ఫ్లిక్స్ తో భాగస్వామిగామారి సినిమాలు నిర్మించింది. కానీ ఇప్పుడు అనుష్క శర్మ నటిస్తోన్న సినిమాతోనే వివాదం నెట్ ఫ్లిక్స్ తో వివాదం తలెత్తడంతో సన్నివేశం మొత్తం మారిపోతుంది. దీంతో అనుష్క ఇప్పుడు సోలోగా ముందుకొస్తే తప్ప పనవ్వదు.‾ నెట‌ఫ్లిక్స్ తో పూర్తిగా తెగదెంపులు చేసుకుని చక్దా ఎక్స్ ప్రెస్ ప్రాజెక్ట్ ని తనహ్యాండ్స్ లోకి తెచ్చుకోవాలి. అందుకు అనుష్క శర్మ చెల్లించాల్సిన మొత్తాన్ని నెట్ ఫ్లిక్స్ కి చెల్లించాలి. అప్పుడే అది సాధ్యమ వుతోంది. అదే సంస్థతో అనుష్క ఒటీటీ ఒప్పందం కూడా క్రితం చేసింది. ఆ నిర్మాణ సంస్థతతో కలిసే సొంత ప్లాట్ ఫామ్ ని తయారు చేసింది. కానీ తాజా పరిస్థితుల నేపథ్యంలో ఓటీటీ ఒప్పందంపై ఆ ప్రభావం పడే అవకాశం కనిపిస్తోంది.



# మెహరీన్ మళ్లీ మత్తెక్కించే బ్యూటీతో!

హాట్ బ్యూటీగా ఫేమస్ అయిన మెహరీన్ క్రేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. కెరీర్ ఆరంభంలో అమ్మడు బొద్దు అందంతోనే బోలెడంత పాపులారిటీ దక్కించుకుంది. అటుపై కొన్నాళ్లకి సన్నజాజి సోయగంలా మారిపోయి కొత్త అనుభూతిని పంచింది. ఈ రెండు దశల్లోనూ మెహరీన్ తెలివిగా సక్సెస్ అయింది. చబ్బీ లుక్ నుంచి స్లిమ్ లుక్ లోకి మారేసరికి ఇమేజ్ పై ప్రభావం పడుతుందని భావించింది గానీ అలా జరగ లేదు. తాజాగా అమ్మడు ఆ రెండు లుక్ ల్ని బ్యాలెన్స్ చేస్తూ ఓ ఫోటోని మార్కెట్ లోకి వదిలింది. %ూశ్రీఖఎఖఅఎబ్వ ఇదిగో ఇక్కడున్న ఫోటోని చూస్తే ఆ వ్యత్యాసం ఏంటి? అన్నది స్పష్టంగా అర్థమవుతుంది. మెహరీన్ ఈ పిక్ లో మరీ చబ్బీ లుక్ లో కాకుండా...టూమచ్ గా సన్నగాను కూకుండా మీడియం లుక్ ని మెయింటెన్ చేసింది. చిట్టిపొట్టి దుస్తుల్లో మెహరీన్ ముస్తాబైన విధానం ఆకర్షిస్తుంది. నుదిటిన ముత్యాల పాపిడి బొట్టు.. జెడని సైత అదే డిజైన్ తో ఎంతో అందంగా మలిచింది. డ్రెస్ ని మ్యాచ్ చేస్తూ చేతికి ధరించిన గాజులు అంతే అందంగా కనిపిస్తున్నాయి. చెవులకు పెట్టిన దిద్దులు ప్రతీది మెహరీన్ ని మరింత అందంగా తీర్చిదిద్దాయి. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. మెహరీన్ అందానికి అభిమానులు ఫిదా అవుతున్నారు. లుక్స్ ప్రెట్టీ అంటూ పొగిడేస్తున్నారు. ఇక అమ్మడి కెరీర్ సంగతి చూస్తే సినిమాల జోరు తగ్గిన సంగతి తెలిసిందే. మూడేళ్ల క్రితం వరకూ స్పీడ్ గా సినిమాలు చేసిన అమ్మడు ఇప్పుడంత వేగంగా చేయడం లేదు. ఈ మూడేళ్ల కాలంలో కేవలం ఏడాదికి ఒకటి చొప్పున ఒక సినిమానే చేసింది. అందులో %--%ఎఫ్ -3%--% తప్ప మిగిలిన రెండు చిత్రాలు ఆశించిన ఫలితాలు సాధించలేదు. స్పార్క్ లైఫ్...మంచి రోజులే సినిమాలు డిజాస్టర్లగా తేలాయి. ప్రస్తుతం తెలుగులో అవకాశాలేవు. తమిళ్ లోనూ ఛాన్సులు కనిపించలేదు. కన్నడలో మాత్రం ఓ సినిమా చేస్తుంది. ఆ ప్రాజెక్ట్ కూడా డిలే అవుతుంది.



# విశ్వక్ 'మోత'.. గోదారోళ్లతో మామూలుగా ఉండదు!

విశ్వక్ సేన్.. ఈ టాలీవుడ్ యంగ్ హీరో సినిమా సినిమాకు తన రేంజ్ ను పెంచుకుంటూ తెలుగు ఇండస్ట్రీలో దూసుకెళ్తున్నారు. మల్టీ టాలెంటెడ్ గా సినీ ప్రియులను అలరిస్తున్నారు. తన గ్రాఫ్ ను పెంచుకుంటూ రకరకాల ప్రయోగాలు చేస్తున్నారు. ఇటీవల గామి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి హిట్ కొట్టేశారు. ఏ హీరో కూడా చేయడానికి సాహసించని అఘోర పాత్రలో నటించి తన యాక్టింగ్ తో శభాష్ అనిపించుకున్నారు. ఇప్పటి వరకు తాను నటించిన అన్ని సినిమాల్లో తెలంగాణ స్లాంగ్ తో అలరించిన విశ్వక్ సేన్.. ఇప్పుడు తన కొత్త మూవీ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరిలో గోదారోళ్ల యాసలో అదరగొట్టనున్నారు. అందుకోసం స్పెషల్ ట్రైనింగ్ కూడా తీసుకున్నారట విశ్వక్. గోదావరి బ్యాక్ డ్రాప్ లో పొలిటికల్ విలేజ్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా.. మరికొద్ది రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. మే17వ తేదీన ఈ మూవీ విడుదలవనుంది. ఇక ఈ మూవీలో స్పెషల్ సాంగ్ ఉందని తెలిసి.. ఫ్యాన్స్ ఎప్పటి నుంచో ఆ పాట కోసం ఎదురుచూస్తున్నారు. ఆ సాంగ్ లో విశ్వక్ సేన్ తో బాలీవుడ్ బ్యూటీ ఆయేషా ఖాన్ ఆడిపాడింది. ఇప్పటికే ఈ సాంగ్ షూట్ పూర్తైంది. తాజాగా ఈ సాంగ్ అప్డేట్ వచ్చింది. మార్చి 25వ తేదీన ఈ లిరికల్ సాంగ్ రిలీజ్ కానుంది. ఈ విషయాన్ని చెబుతూ మేకర్స్ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. మోత మోగిపోద్ది అంటూ క్యాప్షన్ ఇచ్చారు. పోస్టర్ లో విశ్వక్ సేన్, ఆయేషా ఖాన్ ఫుల్ మాస్ లుక్ లో కనిపిస్తున్నారు. వైలెట్ కలర్ చొక్కా, నోటిలో బీడీతో విశ్వక్ అదిరిపోయారు. ఫేస్ లో మాస్ ఎక్స్ ప్రెషన్స్ వేరే లెవల్ లో ఉన్నాయి. ఇక ఆయేషా ఖాన్.. వైట్ కలర్ శారీలో మాయ చేస్తుంది. నాభి పైన వడ్డాణం, సన్నని పైటతో ఫిదా చేస్తోంది. ఎద అందాలతో కవ్విస్తోంది. నడుము వయ్యారాలతో స్టెప్పులు వేస్తూ అదరగొడుతోంది. నవ్వుతోనే అందరినీ బౌల్డ్ చేస్తోంది.ఇక ఈ పిక్ చూసి మోత సాంగ్.. ఫుల్ ఫేమస్ అవ్వడం పక్కా అని నెటిజన్లు చెబుతున్నారు. వెయిటింగ్ ఫర్ సాంగ్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. హోలీ స్పెషల్ గా సికింద్రాబాద్ లోని జేబీఎస్ కంటోన్మెంట్ పార్క్ లో విడుదల చేయనున్నారు. ఈ పాటకు ఆస్కార్ విన్నింగ్ గేయ రచయిత చంద్రబోస్ లిరిక్స్ అందించగా.. యువన్ శంకర్ రాజా బాణీలు కట్టారు. అయితే స్పెషల్ సాంగ్స్ కు సంథింగ్ స్పెషల్ బాణీలు ఇవ్వడంలో యువన్ దిట్ట. మరి ఈ మోత సాంగ్ కు ఎలాంటి మ్యూజిక్ ఇచ్చారో, ఆ పాట ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో చూడాలి.

